# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 19 మార్చి, 2024 | పేజీలు : 07


## కుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కుడా చైర్మన్‌గా నియమితులైన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటనర్సింహారెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, జిల్లా నాయకులు మహ్మద్ చోటు, రుద్వేగ్, హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి పాల్గొన్నారు.



# ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్‌గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రాతో కలిసి ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్‌కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధి విధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్ 18వ తేదీ నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని, మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి ఎన్నికల ప్రవర్తన నియామవళి అమల్లోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం



నియమ నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా కుల, మత, వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడమని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేఉసిన 100 నిముషాల గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని వచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్ బస్టాండ్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేదని ప్రయివేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు నేరుగా సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిశీలించి అప్‌డేట్ చేయాలని అన్నారు. సెక్టార్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** వేసవిలో గ్రామీణ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మంచి నీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో ఏటూరు నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, ఇల్లు శుభ్రం చేసుకునెందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని, వీటికి ముడి నీటిని వాడాలని కోరారు. లీకేజీలు ఉన్న చోట వెంటనే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటితో పాటు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు, బోర్ వెల్సు ద్వారా నీటి ని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, డిప్యూటీ సీఈఓ రమాదేవి, డిఈ నాగేశ్వర్ రావు, తహసిల్దార్, ఎంపిడిఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఎన్నిక నిర్వాహనను

# బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎన్నికల నిర్వాహణను బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పార్లమెంటరీ ఎన్నికలపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వాహన కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రోజువారి నివేధికలు అందించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్స్‌కై అధికారులకు విదులు కేటాయించామని, విధులు సమర్ధవంతంగా నిర్వయించేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాల్సి ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తం చేశామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వాహణ తీరుపై ఓటర్ల జాబితా రూపకల్పన ఇవ్వవలసి ఉందన్నారు. ఎఫ్ఎస్‌టి , ఎస్ఎస్‌టి, టీమలు నియోజకవర్గానికి మూడు చొప్పున నియమించడం జరిగిందాన్నరు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తూ పర్యవేక్షిస్తున్నామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా నివేదకలను అందజేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆర్డిఓ వెంకన్న, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లు తమ సెగ్మెంట్లలో ఏర్పాటు చేపడుతున్న ఏర్పాట్లను వివిరంచారు. స్టేషన్‌ఘనపూర్‌లో 44, పాలకుర్తిలో 49 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఎన్నికల అధికారులు అందరు అప్రమత్తమై సమర్ధవంగా పనిచేయాలన్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్‌డిఓలు, తహాశీల్దార్లులు పాల్గొన్నారు.



# శ్రీ నాగులమ్మ తల్లికి సుంకు పండగ జాతర



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో సోమవారం శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారులు, వడ్డెలు సమావేశం ఏర్పాటు చేసి,శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ (మినీ జాతర) తేది లను ప్రకటించి, జాతర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ మాట్లాడుతూ అమ్మవారి సుంకు పండగ ను మార్చి 26 నుండి మార్చి 29 వరకు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మార్చి 26 మంగళవారం రోజున మండె మెలుగుట, 27 బుధవారం రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, 28 గురువారం రోజున సుంకు పండగ నిర్వహించడం జరుగుతుందని, ఈ పూజా కార్యక్రమం లో భాగంగా గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవిత్ర స్నానాలు చేయడం జరుగుతుందని, ఇదే రోజు గురువారం రాత్రి అమ్మవారికి సంబంధించిన యేల్పుల యొక్క డాలు గుడ్డ కు ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా పూజారులతో పూజలు నిర్వహించి, ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల తో ప్రదర్శించడం జరుగుతుందని, 29 శుక్రవారం నాడు అమ్మవారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించడం జరిగుతుందని తెలిపారు. ఈ సమావే శానికి హాజరైన ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, నవీన్, వడ్డెలు లక్ష్మయ్య, పుల్లయ్య, సమ్మక్క, ఈసం సమ్మక్క, చౌలం భవాని, సుప్రజ, కుర్సం వీరమ్మ,పావని, స్వరూప, రమాదేవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్న కర్ర కుమార్



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ 42వ డివిజన్ రంగశాయిపేట కు చెందిన కర్ర కుమార్ దేవాదాయశాఖ, అటవీ శాఖ మాత్యులు కొండ సురేఖ మురళీధర్ రావు సమక్షంలో, గోపాల నవీన్ రాజ్ ఆధ్వ ర్యంలో గాంధీ భవన్ హైదరాబాద్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతు నాతో పాటు వరంగల్ తూర్పు నుండి 13 మంది డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. అనం తరం మంత్రి సురేఖ కు బొకే ఇచ్చి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పసునూరి దయాకర్,పి ఏ సి ఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పోశాల పద్మ స్వామి గౌడ్, పల్లకొండ ప్రభా కర్, బాల్నే సురేష్, బత్తిని యుగేందర్, బిళ్ళ పవన్, తోట హరీష్ , రాజన్ బాబు, బోరిగం, నర్సింగం, పొడలా సతీష్ , సోలా రాజు, ఉమేందర్, ప్రతాప్, బొల్లు సతీష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రవీణ్



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 15వ డివిజన్కు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎలగొండ ప్రవీణ్ సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా ఎలగొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో గొర్రెకుంట మాజీ సర్పంచ్ మ్యాదరబోయిన చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు నమిండ్ల క్లిమెంట్, జన్ను నర్సయ్య, ఇంద మనోజ్, ఏకుల రాజు, జన్ను లెనిన్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్ని కల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికై కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసునూటి కృష్ణారెడ్డి, కట్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ వాటా సాధించే వరకు పోరాడుతాం



ప్రజాపక్షం/పాలకుర్తి: చట్టసభల్లో బీసీలకు వాటా కల్పించే వరకు తమ పోరాటం ఆగదని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. చట్టసభ లలో బీసీలకు వాటా సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన పాదయాత్ర సోమవారం పాలకుర్తికి చేరుకోగా మండ లంలోని బహుజన, బీసీ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమా లలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభకు కమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నరేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక, హార్దిక భాగస్వామ్యం అంది స్తున్నప్పటికీ పరిపాలన వ్యవస్థలో చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ఇన్నేళ్లలో పాలకు లంతా విఫలమయ్యారని దుయ్యబట్టారు. చట్టసభల్ల బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు అమరుల స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్, సిద్దేశ్వర్, వనజ, కుమార్, అరుణ, భూమా రంగయ్య, కమ్మగాని పరమేశ్వర్, మూల వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య, కళింగరాజు, వెంకన్న, మదార్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు నివృత్తి చేసుకోవాలి



ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ద్వారా రైతులకు రైతు వేదికలలో శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాలు సూచనలు విని వారి సమస్యలు నివృత్తి చేసుకోవాలని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల వ్యవసాయాధి కారి చంద్రన్ కుమార్ సోమవారం తెలిపారు. రాష్ట్ర మొత్తంలో గల 110 రైతు వేధికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేయడమైనదని ఏవో తెలిపారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు నేరుగా వీక్షించే అవకాశం కలుగజేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం నేటి మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నారు. ఈ వారం వరిలో ప్రస్తుతం పాటించ వలసిన మెళకువల మీద డాక్టర్ బి.శ్రీనివాస్ జగిత్యాల నుంచి వారి సూచనలు రైతులకు అందజేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన మెళకువలు గురించి కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ రాజశేఖర్ రైతు లకు సలహాలు సూచ నలు ఇస్తారన్నారు. అదేవిధంగా వేసవిలో సాగు చేసే కూరగా యలు వాటిపై వాడే పురుగుల మందు అవ శేషాలు గురించి రైతు లకు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. కవిత రైతుల సందేహాలకు సమాధానం ఇస్తారని రైతు నేస్తం కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొం టారని తెలిపారు. నియోజకవర్గానికి ఒక రైతు వేదిక చొప్పున స్టెషన్ ఘనపూర్ నియోజకవర్గంలో స్టేషన్ ఘనపూర్ మండలంలోని చాగల్లు రైతువేదికలో ఈ సిస్టమ్ ఏర్పాటు చేయడమైనది. కావున రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్సై హరిత పర్యవేక్షణలో పతరగతి పరీక్షలు




ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలకేంద్రంలో మల్లికు దుర్గ,కన్నారం,పీచర,ఎర్రబెల్లి,గురుకులపాఠశాల,కస్తు ర్భాగాంధిపాఠశాల,వేలేరు పాఠశాలలకు సంబంది చిన పదవతరగతి విద్యార్థులు వేలేరు మండలకేంద్రంలోని పదవతరగతి పరీక్షాకేంద్రాలైనా జిల్లాప్రజాపరిషత్ పాఠశాల,సేయింట్‌ఫ్రాన్సిస్ పాఠశా లలో చీఫ్‌సూపరింటెండెంట్‌లు గౌరి శెట్టి రాజన్న,ఎండి నయీంపాషా,డ్రేవి యర్ ఆధ్వర్యంలలో జరిగిన పరీక్షా కేంద్రాలవద్ద గట్టి బందోబస్తును వేలేరు ఏస్సై హరిత ఏర్పాటుచేసి పోలీ స్‌సిబ్బందితో పర్యవేక్షించారు ఈసం దర్భంగా ఎస్సై హరిత మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలవద్ద గుంపులుగుంపులుగా ఉండకూడదని ఎవ్వరైన దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

## చెన్నకేశవస్వామి జాతర కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/దామెర : మండ లంలోని కొగిల్వాయి హోళీ నుంచి జరిగే శ్రీచెన్నకేశవ స్వామి జాతర కమిటీని గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. జాతర కమిటీ చైర్మన్‌గా గుండా సురేష్, వైస్ చైర్మన్‌గా పాలకుర్తి అశోక్, చుక్క సాంబయ్య, డైరెక్ట ర్లుగా మెట్ల కార్తీక్, గడిపోయిన రమేశ్, తంగెళ్లి హరీష్, ప్రేమ్‌కు మార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగనబో యిన మౌనిక కిరణ్, జంగిలి చందర్, జంగిలి వేణు, కారోబార్ యజ్జం సురేష్, గోల్కొండ సాంబయ్య, సైది, పాలకుర్తి సందీప్, బిక్షపతి, రఘు, జంగిలి రమేశ్, బండి రాజు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ వెంకటరాంరెడ్డికి పలువురి అభినందనలు



ప్రజాపక్షం/హసన్‌పర్తి: కాక తీయ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ(కుడా) చైర్మన్ ఇనుగాల వెంకటరాంరెడ్డిని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేంద ర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు తంగెళ్ల తిరుపతిలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్య క్షుడు రామంచ దయాకర్, మాజీ సర్పంచ్ బండ చంటిరెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, దేవన్నపేట గ్రామాధ్య క్షుడు శ్రీపతి మల్లేశం, బీసీ సెల్ గ్రామాధ్యక్షుడు శ్రీపతి చేరాలు, కొప్పుల సంపత్, సందేల మోహన్, వంగపండ్ల సదానందం, ఆరేళ్ల నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



ప్రజాపక్షం/సంగెం: మండలంలోని నర్సా నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉండీల వేణు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేణు కుటుంబ సభ్యులను కలిసి పరామ ర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సర్పంచులు చత్రునాయక్, బాబు, ఉండీల రాజు తదితరులు ఉన్నారు.

## రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: వల్మిడిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రాములోరి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభ వంగా నిర్వహించేందుకు అందరు కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వల్మిడి గ్రామంలోని శ్రీసీతా రామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే శ్రీరామనవమి సందర్భంగా రాములవారి కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆమె కోరారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారా యణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, మహేందర్, నీరటి చంద్రయ్య, రాఘవరావు, పోగు శ్రీనివాస్, ఐలేష్, యాదగిరి, హరీష్, భాస్కర్, సుధాకర్, తదితరులున్నారు.

# నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషన్ అశ్విని తాజానీ వాకడే అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధి 56వ డివిజన్‌లోని ఫిల్టర్ బెడ్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. నగర ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్ ఇంటెక్ వెల్‌ను పరిశీలించి రిజర్వాయర్ నుంచి బల్దియా పరిధి లోని మూడు ఫిల్టర్ బెడ్‌లకు నీరు చేరే విధానంతో పాటు స్థాని కంగా ఉన్న ల్యాబ్‌లో నీటి నాణ్యత నిర్ధారణ విధానాన్ని, క్లోరినే షన్ ప్రక్రియతోపాటు నిర్వహించే రిజిష్టర్ వివరాలను సిబ్బందిని కమిషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో దేవాదుల నుంచి ఎల్ఎండీ నుంచి రిజర్వాయర్‌లోకి నీరు చేరే ప్రక్రియను అధికా రులు కమిషనర్‌కు వివరించారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడిన కమిషనర్ గత ఐదేళ్ల నుంచి నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఎదు రవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అప్రమ త్తంగా ఉండాలని, నీటి సరఫరా విధానాలకు సంబంధించి బల్దియా తరఫున ఎలాంటి సహకారం అవసరం ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు రాజయ్య, బీఎల్ శ్రీనివాసరావు, డీఈలు సంతోష్, అజ్మీర శ్రీకాంత్, మిషన్ భగీరథ డీఈ జీవన్, ఏఈఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష సెంటర్ల వద్ద పోలీసుల బందోబస్తు



ప్రజాపక్షం/గోవిందరావుపేట: గోవిందరావు పేట మండలంలో సోమవారం నుండి నిర్వహి స్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పస్రా సిఐ శంకర్ అన్నారు. పస్రా ఎస్ఐ కమలాకర్ మాట్లా డుతూ పరీక్ష కేంద్రాల వద్ద అపరిచిత వ్యక్తులు గాని మాస్ కాపీయింగ్ గాని జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పర్చామని 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి అత్యధిక శాతంలో ఉత్తీర్ణులు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణకు వచ్చిన స్క్వాడ్ విభాగం, పోలీస్ శాఖ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి మండలంలో నిరసన



ప్రజాపక్షం/గోవిందరావుపేట: గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎంపి ఓ పై జరిగిన దాడికి నిరసనగా ఎంపిడిఓ జవహ ర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సాజిత బేగం మాట్లాడుతూ కోడేరు మండలంలో ఎంపిఓ మీద దాడి జరగడం అమానుషమని అలాంటి దాడిని ఖండిస్తూ నిరసన తెలుపుతున్నామని దాడి చేసిన ఎంపిపిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసు కోవాలని భవిష్యత్తులో ఇలాంటిది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరి షత్ అభివృద్ధి అధికారి జవహర్‌రెడ్డి, సాజిత బేగం, మండల కార్యాలయ సిబ్బంది ఇక్బాల్, ప్రసూన, పంచాయతీ కార్యదర్శులు సారయ్య, అశోక్, భారతి, శ్వేత, లలిత, శంకర్, శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : కుష్టు వ్యాధి నివారణే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు. కుష్టు వ్యాధి నివారణకు ఈనెల 11 నుండి జరుగుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా సోమవారం తొర్రూరు మండలంలోని వెలికట్టె శివారు జగ్నా తండాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటిలోని కుటుంబ సభ్యులందరికి పరీక్షలు నిర్వహించడం జరి గింది. తొర్రూరు డివిజన్ పరిధిలో 77394 కుటుంబా లకు గాను ఇప్పటి వరకు 43944 కుటుంబాలకు పరీ క్షలు నిర్వహించడం జరిగిందని, అందులో 317 అను మానిత కేసులను గుర్తించడం జరిగిందన్నారు. ఈసంద ర్భంగా వనాకర్ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజ న్‌లో కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించా లన్నారు. ఈసర్వేలో సీహెచ్ఓ విజయ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం నిర్వహణ



ప్రజాపక్షం/గోవిందరావుపేట: పస్రా లోని వడ్డరుగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమా నికి తాడ్వాయి సిడిపిఓ మల్లేశ్వరి విచ్చేసి చిరుధాన్యాల్లో ఉన్న పోషకా లను గురించి ఆమె వివరించారు. సిడి పిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ మునగ ఆకులో, చింత చిగురులో, చెన్నంగిలో, అడవి దుంపలలో ఉన్న పోషక విలువల గురించి పండ్లు, కొబ్బరి, బెల్లం, బాదం, ఖర్జూర, నువ్వులు, పాలు, బాలామృతం, గుడ్లు చిరుధా న్యాల గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. ఉసిరి ప్రాముఖ్యత గురించి చెప్పడం జరి గింది. ఉసిరి, నిమ్మపండు, మామిడిలో ఉన్న విటమిన్స్ 1వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి ప్రతి మహిళా ఐరన్‌తో రక్తహీనతతో బాధపడకూడదని వాటికి సంబం ధించిన ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం ర్యాలీ తీయడం జరిగిందని, తల్లులకు పిల్ల లకు పోషక విలువలపై అవగాహన తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెరగూడెంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్ భాగ్యమ్మ, టి పద్మారాణి, కె పద్మావతి, పి సరిత, ఆయా ఏ కల్పన, ఆశా బి రమణమ్మ, వివో సభ్యులు గ్రామస్తులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/వాజేడు: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటే శ్వర్లు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఇప్పలగూడెం గ్రామంలో సోమవారం ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.
జగన్నాధపురం జంక్షన్‌లో వెంకటాపురం సిఐ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేసి ప్రతి ఒక వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కొత్తవారు, అనుమానితులు కనిపించినట్లయితే పోలీసు లకు సమాచారం అందించాలని తెలిపారు. జగన్నాధ పురం జంక్షన్‌లో వెంకటాపురం సిఐ కుమార్ ఆధ్వ ర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేసి ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే యువత మద్యం, గంజాయి లాంటి మత్తు పదా ర్థాలకు బానిస కావద్దని పేకాట, కోడి పందాలు వంటి చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవ ద్దని ఇట్టి వ్యసనాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్యాల వివా హాలు చిన్న వయస్సులో ప్రేమ పేరుతో బంగారు భవిష్య త్తును నాశనం చేసుకోవద్దని, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. యువత చదువులపై శ్రద్ధ పెట్టి ఉద్యోగాలు సంపాదించుకోవడానికి పోలీస్‌శాఖ తర పున ఎటువంటి సహాయం సహకారాలు కావాలన్నా అందిస్తామని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య తలెత్తిన నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసులను సంప్రదించాలని మధ్యవర్తులను ఆశ్రయించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, టిఎస్ఎస్‌పి పోలీ సులు పాల్గొన్నారు.

## శాలువాతో ఎంపీడీఓ కు సత్కారం



ప్రజాపక్షం/మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల ఎంపీడీఓ భవ నానములో మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ కె.శ్యామ్ సుందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి తమ సమస్యలను పరిష్కరించాలని మల్హర్ మండల కారోబర్లు వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపిఓ విక్రమ్ కుమార్, మండల అధ్యక్షులు కనుకుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అజ్మత్ అలీ, ప్రధాన కార్యదర్శి నారా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు జాలిగాపు శ్రీకాంత్, విజయగిరి బాపు, అజ్మీర తిరుపతిలు పాల్గొన్నారు.

## మండల పెయింటర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని గా భాస్కర్



ప్రజాపక్షం/పాలకుర్తి: మండల పెయింటర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన గాదెపాక భాస్కర్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయ కులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా గాదెపాక భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శిగా సోమన్న, ప్రచార కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా సురేష్‌లతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అజయ్, తూటి పరుశరా ములు, రవి, ఇరుగు అశోక్, మహేందర్, మల్లేష్, ఎడవల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ కన్వీనర్ రవీందర్



ప్రజాపక్షం/ఖానాపూర్: మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ముదంగుల సోములు పద్మ దంపతుల కుమారుడు కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యుడు శ్రీకాంత్ శ్రీజ వివాహ వేడుకలకు ముఖ్య అతి థిగా నర్సంపేట కాంగ్రెస్ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ సోమ వారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో అశోక్‌నగర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కూన మునేందర్ వార్డు మెంబర్ పొనుగోడు ప్రవీణ్‌రావు ఎస్‌సి సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేష్ అయోధ్యనగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు, బిసి సెల్ కార్యదర్శి గాలి మల్లయ్య, బొంపల్లి అనిల్ హాజరకావడం జరిగింది

## చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేసిన పోలీసులు



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నియమావళిని అనుస రించి రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించే లాగున జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ జిల్లాలో గల పలు రహదారుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్‌పి జిల్లా ఎస్‌పి ఆదేశాలతో సోమవారం నాడు పలు చెక్‌పోస్ట్‌లను ఆక స్మికంగా తనిఖీలు నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు.

## నూతన అధ్యక్షురాలు సంగీతకు ఘనంగా సన్మానం



ప్రజాపక్షం/నల్లబెల్లి: పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కొలిపాక సంగీతకు దళిత విధ్యావంతుల వేధిక ఆధ్వర్యంలో నల్లబెల్లి గ్రామ పంచాయతి అవరణలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దళిత విధ్యావంతుల వేధిక కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గోనే ఉపాధ్యాయురాలు కొలిపాక సంగీతకు జిల్లా బాద్యతలు అప్పగించడం హర్షనీయమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి సమస్యలను పరిష్కారించే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కూచన ప్రకాష్, మాజీ సర్పంచు నానబోయిన రాజారాం, పంచాయతి కార్యదర్శి ధర్మేంధర్, సుధాకర్ ,రజిత, మౌనిక, జ్యోతి, రాజు తదితరులు పాల్గోన్నారు .

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ప్రజాపక్షం/నెక్కొండః రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల 23వేల 92 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు సిద్దమయ్యారు. ఇందులో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో అధికారులు మూడు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశారు. ఫాదర్ కొలంబో పాఠశాలలో 197 విద్యార్థిని, విద్యార్థులు హైస్కూల్‌లో 99, మాడల్ స్కూల్ 200 విద్యార్థులు పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. 3 సెంటర్లలో 996 మంది విద్యార్థులకు గాను మాడల్ స్కూల్‌లో ఒక విద్యార్థిని రాయించి మిగతా వారు పరీక్షలు రాశారు. పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి రత్నమాల తెలిపారు.

## ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్



ప్రజాపక్షం/నర్సంపేట : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధికంగా బిజెపి పార్టీ ఓట్లు వేసి భారీ మెజార్టీతో మెడీ సర్కార్‌ను గెలిపించాలని బిజెపి యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణబిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరోసారి మోడీ ప్రభుత్వానికి మరో సారి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ప్రధాన మంత్రి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట యువమోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,కూరపాటి సాయి, ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్ కుమార్, కోమాండ్ల సప్తగిరి, మంద కార్తీక్ రాజ్, చిలువేరు అన్వేష్, భవానిశంకర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్‌లో అప్టిట్యూట్, రీజనింగ్‌పై వర్క్‌షాపు



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సీఎస్‌ఈ, సీఎస్‌డీ విద్యార్థులకు అప్టిట్యూడ్, రీజనింగ్ పై వర్క్ షాపు నిర్వహించారు. ఈసందర్భంగా కళబూశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐటి రంగంలో ప్రవేశ పరీక్ష క్లీయర్ అప్టిట్యూడ్, రీజనింగ్ ఎంతగానో తోడ్పడతాయన్నారు. అప్టిట్యూడ్, రీజనింగ్‌లో వచ్చు ప్రశ్నలకు ఎలా జవాబు చేయాలనే వాటిపై వివరించారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ డీన్ నారాయణ, వ్యక్తి విషయ నిపుణులు రాజేష్, ట్రైనింగ్ అండ్ ప్లెస్‌మెంట్స్ హెడ్ ఫసీ అహ్మాద్ పర్వేజ్, విభాగాధిపతులు కృష్ణ, శ్రీధర్, సమీర్, దేవేందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో కో ఎడ్యుకేషన్ పునరుద్ధీకరణ



ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ బాలుర ప్రభుత్వ డిగ్రీ కళాశాల1997లో కోఎద్యుకేషన్ తో ప్రారంభమై విజయవంతంగా నడుపబడుతుంది. అయితే 2018 విద్యా సంవత్సరం నుండి అత్యాధునిక మౌళిక వసతులతో కూడిన నూతన కళాశాల భవంన సంగాపూర్ శివారులో నిర్మించి కేవలం బాలుర అడ్మిషన్లకు మాత్రమే అనుమతినిస్తూ బాలికల ప్రవేశానికి నిరాకరించారు. దీంతో కళాశాల అడ్మిషన్లు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో కళాశాల నందు మంచి అనుభవం, ఉన్నత విద్యార్హతలు కలిగిన అధ్యాపక బృందం, అధునాతన ప్రయోగశాల సౌకర్యాలు, లైబ్రరీ, జిమ్, హాస్టల్ సదుపాయాలు, విశాలమైన క్రీడా మైదానం, నాలుగు యన్ యస్ యస్ యూనిట్లు మరియు ఒక ఎన్సీసీ విభాగాలు ఉండి, కళాశాల సదుపాయాలు నిర్వీర్యం అవబోతున్న కారణంగా కళాశాల ప్రణాళికా అభివృద్ధి కమిటీ, పట్టణ మరియు సమీప గ్రామాల ప్రజా ప్రతినిధిల ప్రోత్బలంతో కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం మరియు తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ల కృషి ఫలితంగా కళాశాల యొక్క విధానాన్ని కోఎద్యుకేషన్ స్థితిగా పునరుద్ధరించారు. ఈ విధానం ద్వారా కళాశాలలో గల యన్ సీ సీ సదుపాయాన్ని 33 శాతం గా బాలికలకు కూడా ఉండబోతుందని, ఈ సదవకాశాన్ని మరియు కళాశాల వసతులని సద్వినియోగ పరుచుకోవాలనీ కళాశాల యన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫసర్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం యొక్క ఈ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ దీనికి సహకరించిన కళాశాల ఉన్నత విద్యా శాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం, జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, యాదగిరి, ఏజీఓ బాల భాస్కర్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫసర్ లింబాద్రి, ప్రొఫసర్ కోదండరాం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగులపై దాడి చేయడం సరైంది కాదు



ప్రజాపక్షం/నల్లబెల్లి : నాగుర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపిఓపై దాడి చేయడం సరైంది కాదని వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎంపిడిఓ జి.నర్సింహామూర్తి అన్నారు . కోడేరు మండల ఎంపిఓపై దాడికి నిరసనగా మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓ ,ఎంపిఓ ,పంచాయితి కార్యదర్శులు నల్లా బాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్బంగా ఎంపిడిఓ జి.నర్సింహామూర్తి మాట్లాడుతూ ప్రస్తూతం ప్రభుత్వంలో అన్ని శాఖల అంటే అత్యధికంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లి గ్రామాలను అభివృద్ధిలో నిలిపేందుకు అధికారులు శ్రమిస్తున్నారని తెలిపారు . అలాంటి పంచాయితీరాజ్ శాఖలో అతి ముఖ్యమైన మండల పంచాయితి అధికారిపై మండల పరిషత్తు అధ్యక్షులు దాడి చేసి కొట్టడం అమానుషమన్నారు . పంచాయతి రాజ్ శాఖలో స్ధానిక సంస్ధల ప్రజా ప్రతినిథులు ఉధ్యోగులు అందరు కలిసికట్టుగా గ్రామాల మండలాల అభివృద్ధిలో కీలక బాద్యత వహిస్తున్నారని పేర్కొన్నారు . ఉధ్యోగులపై దాడి చేయడం సంఘటనలు పునవృతం కాకుడదని దాడి చేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే మా కార్యాచరణను తెలియజేయల్సి ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపిఓ కూచన ప్రకాష్ ,పంచాయితి కార్యదర్శులు సాధనపెల్లి ధర్మేంధర్ ,పభ్మనాభస్వామి ,రజిత ,శాంత ,జ్యోతి ,అనిత ,యాదగిరి ,విష్ణు ,రంజిత్ ,శ్రీకాంత్ ,మౌనిక తదితరులు పాల్గోన్నారు .

# చారిత్రాత్మక నిర్ణయాలతో సీఎం రేవంత్ ప్రజా రంజక పాలన

ప్రజాపక్షం/గజ్వేల్ : రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న చారిత్రాత్మక పథకాలతో ప్రజాంరజక పాలన జరుగుతోందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ హామీ ఇవ్వగా, కేవలం 100 రోజుల్లోనే అమలు చేసిన ఘనత దక్కించుకున్నట్లు స్పష్టం చేశారు. అలాగే గతంలో వివిధ కారణాలతో కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులు, కార్యకర్తలు తిరిగి స్వగృహ ప్రవేశం చేయాలని ఇందుకోసం తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో బ్రష్టుపట్టిన అభివృద్ధిని తిరిగి కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుండగా, గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నేతల ఆగడాలు, బెదిరింపులు, అక్రమాల ఫలితంగా పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగినట్లు విమర్శించారు. కథ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి హయాంలో అర్హులైన పేదలను గుర్తించి ఇండ్ల పట్టాలు అందజేయగా, వాటిని రద్దుచేసి ఇప్పటివరకు అందించకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. గజ్వేల్ అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు మెజారిటీ ఇచ్చి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డిని ప్రోత్సహించాలని చెప్పారు. పేద ప్రజల అభ్యున్నతిలో తాము నిరంతరం అందుబాటులో ఉంటామని అన్నారు. దళిత బంధు, బీసీ బందు, మైనారిటీ బంధు పేరిట కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిన బిఆర్ఎస్ పార్టీని చరిత్ర క్షమించదని వివరించారు.



# జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు



ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం క్యూస్పైడర్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాంగణ నియామకాలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జానకి తెలిపారు. బిటెక్ ఫైనలియన్ చదువుతున్న సీఎస్‌ఈ, మెకానికల్, ఈఈఈ, విభాగంలో 165మంది విద్యార్థులు పేర్లు నమోదుచేసుకోగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కర్షన్, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించగా 36మంది ఎంపికైనట్లు తెలిపారు. వీరికి నియామక పత్రాలను అందించారని, బిటెక్ పూర్తి అయిన వెంటనే వారిని జాబ్‌లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ ప్రియాంక, కళాశాల యాజమాన్యం దేవేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, డైరెక్టర్ వాహినిదేవి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రామ్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలి

ప్రజాపక్షం/తొర్రూరు : సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించా లని సిపిఎం మహబాదు జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. సోమవారం మహబాదు జిల్లా తొర్రూరు మండలం గోపలగిరి గ్రామంలో యన మల వెంకటయ్య (వైవి) ద్వితీయ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీపిఎం సీనియర్ నాయకులు జెన్నపురెడ్డి సోమిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగ స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అలువాల వీరయ్య మాట్లాడుతూ వెంకటయ్య తన జీవిత కాలమంతా పేదలు, కూలీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసి నిజమైన కమ్యూనిస్టుగా మంచి పేరు సంపాదించారన్నారు. వివక్షతలేని సమసమాజ స్థాపన కోసం, పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే మనం వెంకటయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూనే పేద బడుగు బలహీన వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్దిపొందడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుతో దేశ ప్రజలు విచ్ఛిన్నమవుతున్నారన్నారు. బిజెపి కుట్రలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెట్టి పేదలను మరింత పేదలుగా మార్చి బానిసలుగా చేసేందుకు పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఎర్రజెండా ద్వారా పేదలు, కూలీలు, మధ్య తరగతి ప్రజానీకం కోసం నికరమైన పోరాటాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఎర్రజెండా ఒక్కటే పరిష్కారం అని నమ్మిన వెంకటయ్య దారిలో పయనించడమే వారికి ఇచ్చే మన నివాళులు అన్నారు. తొర్రూరు జెడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతంలో కమ్యూనిస్టు సిద్ధాంతాల నమ్మి జీవితకాలం అంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన నిజమైన కమ్యూనిస్టు వైవి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపిఎం నాయకులు బొల్లం అశోక్, గునిగంటి మోహన్, సిపిఐ నాయకులు ఘణపురం లక్ష్మణ్, పెరు మాండ్ల తిలక్ బాబు, బాణాల రాజన్న, గజ్జి రాంమూర్తి, సీఐటియు నాయకులు జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, కెవిపిఎస్ నాయకులు దొనుక దర్గయ్య, రాపోలు వీరన్న, వల్లపు మల్లయ్య, పసులాది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై వరదలై పారుతున్న మురికి నీరు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : డ్రైనేజీలు నిండిపోయి రోడ్లపై వరదలై పారుతున్న మురికి నీరును పట్టించుకునే నాధుడే లేడు. మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి గ్రామంలో సుమారు 15 రోజుల నుండి డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండిపోయి మురికి నీరు మొత్తం రోడ్లపై ప్రవహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వాటర్ ట్యాంకు వద్ద ఉన్న డ్రైనేజీ పూర్తిస్థా యిలో నిండిపోవడంతో డ్రైనేజీ నీళ్లు రోడ్లపై ప్రవహిస్తుండడంతో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని ఆ కాలనీవాసులు పేర్కొ న్నారు. దోమల వల్ల గ్రామస్తులు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా వెంటనే సంబంధిత అధికారులు సమస్యను అర్థం చేసు కొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతీ ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రతీ ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని రంగం పేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సర స్వతీ స్వామీ అన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని నాగసాన్పల్లిలోని ఉమా కేదారిద్వార్ స్వామీ ఆలయంలో నెలవారీ మాసపూజలు నిర్వహించారు. అనంతరం ఏడుపాయల వనదుర్గమాతను దర్శం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చ కులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామ్ శర్మ , కొత్తపల్లి సొసైటీ చైర్మన్ ప్యార్ల రమేష్ గుప్తా, ఎర్రం రవీంద్రర్, పార్టీ నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి యాబన్న, రవీందర్ సెట్, ఎర్రం రమేష్, భూషణం, భక్తులు పాల్గొన్నారు.

## బీరప్ప జాతరను సందర్శించిన పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్




ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: బీరప్ప జాతరను పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ సందర్శించారు. జహీరా బాద్ పార్లమెంట్ పరిధిలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ,పెద్ద శంకరం పేట మండలం అరేపల్లి గ్రామంలో నిర్వహించిన బీరప్ప జాతరలో నారాయణ్ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. స్థానికులు , నాయకులు ,కార్యకర్తలు ,అభిమాను లతో కలిసి బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేటి నుంచి రైతు నేస్తం కార్యక్రమం

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫ రెన్స్ సిస్టం ద్వారా రైతులకు రైతు వేదికలలో నుండి శాస్త్ర వేత్తలు ఇచ్చే సూచనలు సలహాలను విని వారి సమ స్యలను నివృత్తి చేసుకొనుటకు 10 రైతు వేదికలలో వీడి యోకాన్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగినట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. ప్రతి మంగళవారం ఈ రైతు నేస్తాం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటల నుండి 11.30 వరకు నేరుగా వీక్షించే అవ కాశం కలగజేసినారు. నేటి ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు వీరు తెలిపారు. ఈ వారంలో వరి ప్రస్తుతం పాటించవలసిన మెళకువల మీద డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుండి వారి సూచనలు రైతులకు అందజేయనున్నట్లు వీరు తెలి పారు. తదుపరి ఆయిల్ పాము, సాగులో తీసుకోవాల సిన మెలకువలను గురించి డాక్టర్ రాజశేఖర్, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డీస్ రైతులకు సూచ నలు సలహాలు ఇస్తారన్నారు. వేసవిలో సాగు చేసే కూర గాయలు వాటిపై వాడే పురుగుమందులు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కె. కవితా రైతులకు సందేహాలకు సమాదానం ఇస్తారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి పాల్గొన్నారు. రైతులు తమ తమ రైతు వేదికల నుండి ఈ సదవకాశానిన వినియోగించవ లసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఒక ప్రకట నలో తెలిపారు.

## మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం



ప్రజాపక్షం/సదాశివపేట : మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినవి. పదవ తరగతి పరీక్షలకు వంద శాతం అభ్యర్థులు హాజరైనారు. సదాశివపేట మండలంలోని 7 పరీక్ష కేంద్రాలలో మొత్తం 1152 మంది విద్యార్థులకు 1152 మంది విద్యార్థులు వంద శాతం హాజరైనట్లు మండల విద్యాధికారి డి అంజయ్య ,తహసీల్దార్ సరస్వతి తెలిపారు. వీరు అన్ని పరీక్షకేం ద్రాలను సందర్శించారు.

**పుల్కల్ మండలం ...**

పుల్కల్ మండలం లో రెండు పరీక్షా కేంద్రాలలోటీఎస్ మోడల్ స్కూల్ బస్వాపూర్ పాఠశాలలో 184 విద్యార్థు లకు ,184 మంది విద్యార్థులు హాజరైనారు. టీఎస్ఆర్ డబ్ల్యు ఎస్ సింగూర్ గురుకుల పాఠశాలలో 190 మంది విద్యార్థులకు 189 మంది విద్యార్థులు హాజరై నారు. చౌటకూర్ మండలం చౌటకూర్ మండంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 239 విద్యార్థులకు 239 విద్యార్థు వంద శాతం హాజరైనారు.

## పంచాయతీ అధికారిపై దాడి చేయడం అమానుషం



ప్రజాపక్షం/కొహెడ: నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపిఓ పై జరి గిన దాడికి నిరసనగా కొహెడ మండల ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్య దర్శులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ అధికారుల సంఘం స్టేట్ కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ పంచాయ తీరాజ్శాఖలో, మండల పంచాయతీ అధికారిపై మండల పరిషత్ అధ్యక్షులు దాడి చేసి కొట్టడం అమా నుషం అన్నారు.ప్రస్తుతం అన్ని శాఖల కంటే అత్యధి కంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముంగిట్లోకి తీసుకువెళ్లి గ్రామా లను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న శాఖ పంచాయతీ రాజ్ శాఖ అన్నారు.మళ్ళీ ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకూడదని దాడి చేసిన ఎంపీపీ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కృష్ణయ్య, కార్యాలయ పర్యవేక్షకులు మహిపాల్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో ఆరోగ్య రక్షణ



ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: పోషణ పక్వడా ఉత్స వంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ జంట పట్టణమైన శివునిపల్లిలో అంగన్వాడీ టీచర్ల చిరుధాన్యాలను ఆహారంగా తీసుకో వడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మనం రోజు తీసుకునే ఆహారంలో చిరు ధాన్యాలు అధిక శాతం తీసుకోవాలని గ్రామస్తు లకు అవగాహన కల్పించారు. తద్వారా క్యాన్సర్, గుండె, నరాలకు సంబంధించిన వ్యాధులు బారిన పడ కుండా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో అరుణ, అనురాధ, ఉపేంద్ర, శోభ, సరోజన, స్వరూప, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## కల్లుగీత వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడుగా బాస్కర్‌గౌడ్



ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: తెలంగాణ గౌడ,కల్లుగీత వృత్తిదారుల సంఘం సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి గ్రామానికి చెందిన బబ్బూరు బాస్కర్‌గౌడ్‌ను సోమవారం అర్బన్ మండల అధ్యక్షునిగా,రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్ నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలపై అను నిత్య ముందుండి పోరాడుతానని,సంఘం నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తానని,కల్లుగీత వృత్తి పరిరక్షణకై పాటుపడుతానని తెలిపారు. తనపై నమ్మకంతో అర్బన్ మండల అధ్యక్షుడిగా నియ మించిన రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాల చందర్,జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్,పాశం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోతు మంగీలాల్



ప్రజాపక్షం/గార్ల: లంబాడీ సామాజిక వర్గం నుండి డా, లకావత్ లక్ష్మి నారాయణ నాయక్,కు రాజ్య సభ సీటు కేటాయించాలని,లేదా ఎమ్ఎ ల్సీ,ని చేసి మంత్రి పదవి ఇవ్వాలని అంబాద హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వాంకు డోత్ మంగీలాల్,సంఘం సభ్యులు కోరుతున్నారు. సోమవారం నాడు మండలంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. లకావత్ లక్ష్మి నారాయణ డాక్టరేట్ చేసి,పాలకుర్తి నియోజక వర్గంలో 2018 నుండి23 వరకు పార్టీ ఇంచార్జిగా పనిచేసి,యశస్విని రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోశించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్ష్మి నారాయణ సతీమణి జెడ్పి చైర్మన్ గా ప్రజ లకు సేవలందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా తమ సేవలను అందిస్తున్న లకావత్ లక్ష్మి నారాయణ నాయక్,కు తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్య సభ సీటు లేదా, ఎంఎల్సీ ఇచ్చి గిరిజన మంత్రిని చేయాలని, లంబాడా హక్కుల పోరాట సమితి నుండి రాష్ట్ర కాంగ్రెస్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్‌కు రేవూరి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** వరంగల్ కుడా చైర్మన్‌గా ఎన్నికైనటువంటి ఇనగాల వెంకట్‌రామ్ రెడ్డిని ఆయన స్వగృహంలో ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవూరి జైపాల్ రెడ్డి వెంట మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు గీత రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కట్ల వెంకటేశ్వర్లు (56) ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి ఆయన స్వస్థలం. భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుండెపోటుతో మృతిచెందారు. వెంకటేశ్వర్లు మృతిపట్ల ఎంపిపి అనిత, ఎంపిడిఓ వీరేశం, ఎంపిఓ నాగరాజు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషన్‌ను ప్రభుత్వం అదుకోవాలి



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషన్‌ను ప్రభుత్వం అదుకోవాలని యూనియన్ అధ్యక్షులు నాతి శ్రీనువాస్ అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో సోమవారం ధర్మసాగర్ మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషన్‌ను యూనియన్ మూడోవ వార్షికోత్సవం కేక్ కట్టింగ్ చేసి ఘనముగా జరుపుకున్నారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.ప్రతిప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషన్‌కు హెల్త్ కార్డు,పమాదభీమా ఇవ్వాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమములో మదాసి శ్రీను,రాకేష్,రాజశేఖర్,వాసు,ప్రభాకర్ తదదితరులు ఉన్నారు.

## జంగాకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డికి పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికొండ చిన్నరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సదానందం, యువజన నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు.

## మృతుడికుటుంబానికి ఆర్థికసహాయం



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరుమండలంలోని పీచర గ్రామానికి బత్తిని వెంకన్న ఇటీవలేఅనారోగ్యంతో మ్రుతిచెందగా వారికుటుంబాన్ని తాజామాజీసర్పంచ్ మ్యాక రవిందర్,కాంగ్రేస్‌గ్రామశాఖ అధ్యక్షుడు మంతపురి రాజు,కొలిపాక వెంకటేష్,జల్తారి శ్రీనివాస్,కారోబార్ నోముల రమేష్,సొన్నాయిల రాజు,ప్రసాద్ తదితరులు పరామర్శించి ఏడువేల రూపాయలను అందించారు.

# పాడిరైతులు ప్రత్యేక పశువైద్య శిబిరాలు వినియోగించుకోండి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె. వెంకట నారాయణ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గట్లనర్సింగాపూర్, ముత్తారం గ్రామాలలో తొలిరోజు పశువైద్య శిబిరాలు ప్రారంభించారు. వరంగల్ మామూనూరు పశువైద్య కళాశాల, హనుమకొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా 7రోజుల ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశువైద్యాధికారులు డా. వెంకటనారాయణ, డా. బాలకృష్ణ, డా. శ్రీధర్, ములుకనూరు మహిళ డైయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ భాస్కర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా డా. వెంటకనారాయణ మాట్లాడుతూ పాడి రైతులు ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డా. శ్రీధర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భదారణ, కేవలం ఆడ దూడల మాత్రమే పుట్టేందుకు సెక్స్ పార్డెట్ సెమెన్ అందుబాటులో ఉందని పాడి రైతులకు అవగాహన కల్పించారు. మహిళ డైయిరీ అధ్యక్షురాలు ధనశ్రీ మాట్లాడుతూ మహిళ సహకార సోసైటీ ద్వారా 2వందలకు పైగా గ్రామాలలో సుమారు 24వేల మంది మహిళల సహాకారంతో 68వేల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతులతో పశుపోషణ జరిపి సరైన కృత్రిమ గర్భాధారణ పాటిస్తే అధిక పాల దిగుబడి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 33 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స, గర్భనిర్ధారణ పరీక్షలు, 63 పశువులకు సాధారణ వైద్యం, 3 పశువులకు శస్త్రచికిత్సలు చేసినట్లు మండల పశువైద్యాధికారి మాలతి తెలిపారు. .

## పదవ తరగతి పరీక్షల్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా జనగామ జిల్లా అధనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి వార్షిక పరీక్షల సరళిని తెలుసుకున్నారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్‌లోని పలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పదోతరగతి పరీక్షల కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 6వేల 698 మంది పరీక్షలు రాస్తున్నారు, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించామని, అదే విధంగా హెల్త్ క్యాంప్‌లు, మందుల పంపిణీ కోసం ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉంచడం జరిగిందన్నారు. పరీక్షలు ముగిసిన తరువాత జవాబు పత్రాల తరలింపు కోసం ఎస్కార్డుతో భద్రత కల్పించి తరలించడానికి ఏర్పాటు చేశామన్నారు. విద్యార్డులు ఎలాంటి బయాందోళలను గురి కాకుండా పరీక్షలు వ్రాయాలని సూచించారు.

**99.84 శాతం మంది హాజరు**

జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలకు 99.84 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు డిఈఓ రాము తెలిపారు. 6698 మంది విద్యార్థులకు గాను 6687 మంది హాజరయ్యారని, 11మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పరీక్ష కేంద్రాలను సందర్శించగా వారిలో పాటు ప్రత్యేక బృందాలు 11 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారిగా 8 కేంద్రాలు మొత్తంగా 20 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఈఓ తెలిపారు.

## వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నా..



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్:** తెలంగాణ ఉద్యమ సమయంలో తాను చురుకుగా పాల్గొనడం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో తనకు వరంగల్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున అవకాశం ఇవ్వాలని ఎన్ఆర్ఐ చింత ప్రవీణ్ కుమార్ కోరారు. సోమవారం హన్మకొండలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమవేశంలో ఎన్ఆర్ఐ చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనకు వరంగల్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున అవకాశం ఇస్తే విద్య, వైద్యం, ఉపాధి కోసం వరంగల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులను తాను ఇప్పటికే కలిసి వరంగల్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున అవకాశం ఇవ్వాలని కోరినట్లు చింత్ర ప్రవీణ్ తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపిటీసీ చింత ప్రకాష్, జిల్లా మైనారిటి నాయకులు ఎండి జాఫర్ బాబా, ఖిలా వరంగల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరాజు, అల్లి తిమ్మపూర్ గ్రామ అధ్యక్షులు ఆవునూరి దశరథం, నాయకులు ఎన్ శివకుమార్, కొమ్ము అబ్బయ్య,నవీన్, రవికుమార్, గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల రవి పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉన్నందున లైసెన్స్ తుపాకులను పోలీస్‌స్టేషన్‌కు అప్పగించాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పార్లమెంట్ సాధరణ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. ఈఎనెల 25 లోపు పోలీస్‌స్టేషన్‌లో లైసెన్స్ తుపాకులను డిపాజిట్ చేసి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం పొందవచ్చునని సిపి వెల్లడించారు. సోమవారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 25 లోపు లైసెన్స్ తుపాకులు డిపాజిట్ చేయనివారు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాను సారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు,ప్రతినిధులు, తూచ తప్పకుండ పాటించాలన్నారు. జిల్లాలో బార్డర్ పోలీస్ స్టేపరిధిలో 10 చెక్‌పోస్టులు ఏర్పాటవు చేసినట్లు తెలిపారు. 24 గంటలపాటు వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత




**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని వాగువద్ద ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన బొజ్జ రాజు తండ్రి శివయ్య,బొజ్జ సమ్మయ్య తండ్రి శివయ్య లకు సంబందించిన రెండు ఇసుక ట్రాక్టర్లను వేలేరు ఎసై హరిత సోమవారం పట్టుకున్నారు ఈసంధర్భంగా ఎసై మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించేక్రమంలో మల్లికుదుర్ల గ్రామశివారులో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బొజ్జ రాజు,బొజ్జ సమ్మయ్య లు అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుకట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని మండలంలో ఎవ్వరైనా అనుతలులేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన నల్లబెల్లి ఎస్ఐ




**ప్రజాపక్షం/నల్లబెల్లి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి నూతన ఎస్ఐగా బి. రామారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు . నల్లబెల్లి ఎస్ఐగా పని చేసిన నైనల నగేష్ బదిలిపై వరంగల్ కమీషరేటుకు బదిలిపై వెళ్లడంతో ఆయన స్థానంలో హన్మకొండ ఎస్ఐగా పని చేస్తున్న ఎస్ఐ రామారావు బాధ్యతలు తీసుకున్నారు . మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. ప్రజలు గ్రామంలో జరిగే చట్టవ్యతిరేక కార్యకలపాలు పోలీసులకు తెలిపి సహకరించాలని కోరారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం అని మెదక్ జిల్లా రెడ్డి సంఘం నాయకులు పెద్దపైడి నవీన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ కోసం గత పది సంవత్సరాలుగా పోరాడుతున్నామని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సంఘం కోసం అహర్నిశలు పాటుపడుతున్నఅధ్యక్షులు రాజేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్ వారు ఆర్థిక సహకారం వృథ్వీరాజ్ అందించారు.



నిత్యం సమాజ సేవలో ఉంటున్న ఎండిఆర్ ఫౌండేషన్ మరో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గీతం యూనివర్సిటీ సమీపంలో మూత పడిన హోటల్లో ఎక్కడి నుంచో వచ్చి ఒక యాచకుడు చుట్టపక్కన వాళ్లు ఇచ్చే తిండిని తింటూ పడుకుంటూ ఉండేవాడు. మూడు రోజుల నుంచి దుర్వాసన రావడంలో స్థానికులు పటాన్చెరువు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా పోలీసులు వైద్యులను పిలిచి పరీక్షించగా అతను చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఇతనికి సంబందించిన వివరాల కోసం సంబంధిఇచన వివరాల కోసం పోలీసులు వివిధ పోలీస్ స్టేషనులకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా అతనికి సంబందించిన వివరాలు ఏవి తెలియలేదు. దీంతో ఎండిఆర్ ఫౌండేషన్ సమాచారం అందించగా మృతదేహానికి అంత్యక్రియలు ఎండిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలకు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే అంత్యక్రియలకు ఎండిఆర్ ఫౌండేషన్ కో .ఫౌండర్ ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

## పుడ్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంఏ ఫహీం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** పుడ్‌కార్పోరేషన్ చైర్మన్‌గా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన ఎంఏ ఫహీం నియమించారు.



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాత్రి పలువురికి కార్పోరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చిన విషయం విధితమే . ఈ జాబితాలో ఫహీంకు అవకాశం దక్కింది. కాంగ్రెస్ విధేయుడిగా పార్టీ అప్పగించిన పన సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫహీం పార్టీ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏఐసీసీ పీసీసీ పెద్దలతో మంచి సంబందాలు కలిగి అందరితో అప్యాయంగా ఉండే ఆయనకు కార్పోరేషన్ పదవి రావడంతో ఆయన సన్ని హితులు, సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తనకు అవకాశం కల్పించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఏ ఫహీం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలంగాణ ప్రభుత్వంలో తనను భాగస్వామిని చేయడానికి సహకరించిన పార్టీ తెలంగాణ ఇన్ చార్జ్ దీపాదాష్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు మంత్రి దామోదర్ రాజనర్సింహ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ప్రభుత్వ సలహాదారు నరేందర్,రెడ్డి, హర్శక వేణుగోపాల నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు ఫహీం కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. అదనపు కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ ఉన్నారు.




# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్

**ప్రజాపక్షం/జహీరాబాద్ :** గత మూడు రోజుల క్రితం రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 54 కార్పోరేషన్ చైర్మెన్లలో 37 రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిన సంగతి తెలిసిందే. సంగరెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిషద్ ఎంపిపి ఎన్ గిరిధర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించినందున తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఆయన స్వగృహంలో నూతన రాష్ట్ర ఫిల్మ్ డేవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ సభ్యులు అనిరుద్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ పదవి వచ్చినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా ప్రభుత్వం అవకాశం కల్పించినందున సమర్థవంతంగా బాధ్యతలు నుర్వర్తిస్తూ మంచి పేరు సాధించుకోవాలని అన్నారు. నూతన ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డికి చారవణిలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపినారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలికి అదనపు గౌరవం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు జగ్గారెడ్డి తూర్పు జగ్గారెడ్డి సతీమణి నిర్మల తెలంగాణ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా కార్పోరేషన్ చైర్ పర్సన్ గా నియమించబడ్డారు. ప్రస్తుతం నిర్మా జగ్గారెడి సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్న విషయం విదితమే. ఇటీవల జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకవచ్చినప్పటికి సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఓటమి చెందడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇక్కడి నుండి బీఆర్ఎస్ కు చెందిన చింతా ప్రభాకర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న విషయం విదితమే కాగా పార్టీ కార్యక్రమాల్లో నిర్మల వెళుతున్న క్రమంలో ఏ ఫోటోకాల్ లేకుండా పార్టీ లీడరైన మీరు ఎలా వస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకుంటున్నారు. అంతే కాంకుండా స్వయంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నిర్మల తీరు బాగాలేదని శాసన సభ స్పీకర్ కు పిర్యాదు చేశారు కూడా ఈ ప్రోటోకాల్ సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ ల మద్య ఘర్షణలకు దారితీసింది. ఈ నేపత్యంలోనే పార్టీ అధిష్టానం నిర్మలకు కార్పోరేషన్ చైర్ పర్సన్ పదవి ఇచ్చిందని చెప్పుకోవచ్చు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న నిర్మల ఒక సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అధికారిక కార్యక్రమాల్లో కూడా పాల్గొగనున్నారు. సతీమణికి పదవి తెప్పించుకుని జగారెడ్డి పంతం నెగ్గించుకున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ హవా చూపిస్తామని జగ్గారెడ్డి అనుచరులు సంతోషం వ్యక్తం చేశారు.



# పది పరీక్షలకు 2826 మంది విద్యార్థులు

**ప్రజాపక్షం/జహీరాబాద్:** 202324 విద్య వార్షిక సంవత్సర పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యి తొలి రోజు పరీక్ష సజావుగా సాగినట్లు జహీరాబాద్, మొగుడం పల్లి మండల విద్యాధికారి బస్వరాజ్ తెలిపారు. సోమవారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్, మొగుడం పల్లి మండలాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైయ్యాయి. పరీక్ష సెంటర్లకు విద్యార్థులు సమయానికి ముందుగానే వచ్చారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మండల విద్యాధికారి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మొగుడం పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు గాను 216 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి రావడంతో 100 శాతం హాజరు నమోదైనది. జహీరాబాద్ పట్టణ కేంద్రంలో 2614 మంది విద్యార్థులకు గాను 2610 మంది విద్యార్థులు హాజరయ్యి 4 గురు విద్యార్థులు గైర్హాజరు అయిన్నట్టు మండల విద్యాధికారిగా బస్వరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల ఏంఈఓ బస్వరాజ్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ముందస్తుగానే పరీక్ష కేంద్రానికి చేరుకొవాలని, ఎండ కాలం కావడంతో పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు దాహార్తిని తీర్చుకొనేందుకు తాగు నీరు సదుపాయాన్ని కల్పించడం జరిగిందని అన్నారు.



## ప్రారంభమైన పది పరీక్షలు



**ప్రజాపక్షం/చిలిపిచెడ్ :** చిలిపిచెడ్‌లో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం తెలుగు సబ్జెక్టుతో ప్రారంభమయ్యాయి. మండలంలో ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ సెంటర్ ఒకటే ఉండగా అందులో చిలిపిచేడ్, గౌతపూర్, చండూర్, ఫైజబాద్, సోమక్కపేట, పాఠశాలల విద్యార్థులు చిలిపిచెడ్ సెంటర్ లో పరీక్షలు రాశారు. మొత్తం 131మంది విద్యార్థులు ఈ సెంటర్ లో పరీక్షలు రాశారు. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డులపై అంటించగా విద్యార్థులు గుమి కూడి వేతుకులాడుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల ద్వారాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రం వద్ద సందడి కనిపించింది.

## వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్

**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన గోప్కె సుగుణ బాల్ నర్సయ్య దంపతుల కుమారుడు యాదగిరి వివాహం జరిగింది. ఈ వివాహానికి కె హెచ్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లూరి హనుమంతరావు హాజరై సోమవారం భారీ ఆర్థిక సాయం అందజేశారు. వివాహానికి అవసరమయ్యే పుస్తే మెట్టేలకు 25వేల రూపాయలు, అదేవిధంగా పెళ్లి భోజనానికి 50వేల రూపాయలు మొత్తం 75 వేల రూపాయలు హనుమంతరావు తన సొంత డబ్బులను వ్యాచించారు. ఈ సందర్భంగా కె హెచ్ ఆర్ మాట్లాడుతూ తను సంపాదనలో కొంత భాగాన్ని ఇలా దానధర్మాలకు వివాహాది శుభ కార్యాలకు అందజేయడంలోనే తనకు ఎంతగానో సంతోషం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హనుమంతరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, మాజీ సర్పంచ్ కల్లూరు కీర్తన హనుమంతరావు, ప్రవేట్ సర్వేయర్ కల్లూరి ముత్యాలు రాణెమ్మ దంపతులు ఉన్నారు.



## స్టేట్‌బోర్డర్ క్రైమ్ సమావేశానికి హాజరైన తెలంగాణ కర్ణాటక పోలీసులు




**ప్రజాపక్షం/జహీరాబాద్:** ఇరు రాష్ట్రల సరిహద్దులో పటిష్టమైన తనిఖీలు, పరస్పర సహకారం చెకింగ్ కోసం సోమవారం నాడు జహీరాబాద్ మండల పరిదిలోని మహేం ద్రమహీంద్రా పరిశ్రమ సెమినార్ హాల్లో జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన స్టేట్ బోర్డర్ క్రైమ్ సమావేశంలో చించొలి, బీదర్, హుమ్నాబాద్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్ పెక్టర్లు హాజయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా జరిగే చర్యలను అడ్డుకునేందుకు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, చర్చలు మంచి సానుకూల వాతావరణంలో జరిగాయని, అటు సిద్దాపూర్ తండా, ఇటు చిరగ్ పల్లి బోర్డర్, హుస్నెల్లి బోర్డర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి చట్టవ్యతిరేకమైన చర్యలను అడ్డుకొంటమని అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్లు రవి, నాయిమోద్దీన్, సబ్ ఇన్స్ పెక్టర్లు కోహిర్ కృష్ణ గౌడ్, రూరల్ ప్రసాద్ కుమార్, చిరగ్ పల్లి, హోద్నుర్ ఎసైలు పాల్గొన్నారు.